**తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానము :**

**హైదరాబాద్**

సివిల్ రివిజన్ పిటిషన్ నెం. 7671/2018

మధ్య:

పల్లెపాటి నరసయ్య, తండ్రి: దివంగత నారాయణ, 76 సం,లు,

వ్యవసాయం, నివాసం: అంకిరెడ్డి పల్లె గ్రామము,కీసర మండలం,

రంగారెడ్డి జిల్లా మరియు ఆరుగురు ఇతరులు

......అప్పీలు దారులు

వర్సెస్

పి.సత్యనారాయణ, తండ్రి: దివంగత బాలయ్య, 68సం,,లు, వ్యవసాయము,

నివాసం: సంపన బోలె గ్రామము, షామీర్ పేట మండలం,

రంగారెడ్డి జిల్లా మరియు ఆరుగురు ఇతరులు ....

ప్రతివాదులు

తీర్పు వెలువడిన తేదీ:

01.08.2019 ఆమోదం కోసం సమర్పించబడింది:

**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీఎం.ఎస్. రామ చంద్రరావు**

1. స్థానిక వార్తాపత్రికా విలేఖరులు తీర్పులను చూడటానికి అనుమతించవచ్చా?
2. తీర్పు యొక్క కాపీలు లా రిపోర్టర్స్/జర్నల్స్ కు గుర్తించబడతాయా?
3. న్యాయమూర్తులు తీర్పుల యొక్క కాపీలను చూడ కోరవచ్చునా?

**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీఎం.ఎస్. రామ చంద్రరావు**

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీఎం.ఎస్. రామ చంద్రరావు

సివిల్ రివిజన్ పిటిషన్ నెంబరు. 7671/2018

తేదీ; 01.08.2019

మధ్య:

పల్లెపాటి నరసయ్య,తండ్రి:  దివంగత నారాయణ, 76 సం,లు,వ్యయసాయం,
నివాసం:  అంకిరెడ్డి పల్లె గ్రామము,కీసర మండలం,రంగారెడ్డి జిల్లా మరియు
ఆరుగురు  ఇతరులు.                                        ... పిటిషనర్లు

మరియు

పి.సత్యనారాయణ, తండ్రి: దివంగత బాలయ్య,68సం,,లు,
వ్యయసాయము,నివాసం: సంపన బోలె గ్రామము, షామీర్ పేట మండలం,
రంగారెడ్డి జిల్లా మరియు ఆరుగురు ఇతరులు                ..... ప్రతివాదులు

పిటిషనర్ల తరపు  న్యాయవాది : మిస్టర్ ఎం. ఆనంద్ కుమార్
1 నుండి 4 వరకు ప్రతివాదుల తరపు  న్యాయవాది  :  మిస్టర్. కె. జగదేశ్వర్ రెడ్డి
5 నుండి 7వరకు  ప్రతివాదుల తరపు న్యాయవాది  :  ఎవరు హాజరుకాలేదు
నమూనా:
ప్రధాన సారాంశము:
?అనులేఖనాలు:
1.2012(5) ఎ.ఎల్.డి. 243
2.2009(3) ఎ.ఎల్.టి. 236
3. 2011 (6) ఎ.ఎల్.టి. 299

**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీఎం.ఎస్. రామ చంద్రరావు**

సివిల్ రివిజన్ పిటిషన్ నెంబరు. 7671/2018

**ఉత్తర్వు:**

V అదనపు జిల్లా జడ్జి, బోనగిరి కోర్టు యొక్క ఓఎస్.నెం. 113/2013 కి చెందిన ఐ.ఎ.నెం. 695/2018లో తేది. 03-12-2018 నాటి ఉత్తర్వును సవాలు చేస్తూ భారత రాజ్యాంగము యొక్క, ఆర్టికల్ 227 క్రింద ఈ రివిజన్ పిటిషన్ దాఖలైనది.

పిటిషనర్లు దావాలో వాదులు, దావా షెడ్యూలో ఆస్తి విభజన, మరియు ప్రత్యేక స్వాధీనము కొరకు వారు దాఖలు చేసినారు.పిటిషనర్ల తరపున సాక్ష్యము ముగిసిన పిదప, మరియు ప్రతివాదులు/ప్రతివాదు ల సాక్ష్యము ప్రారంభ సమయంలో, సివిల్ ప్రొసీజర్ కోడ్, 1908 (సిపిసి)

ఆర్డర్ VIII రూల్ 1-ఎ క్రింద రక్షణను కోరుతూ కొన్ని దస్తావేజుల స్వీకరణ కొరకు ప్రతివాదులు ఐ.ఎ.నెం. 695/2018 దాఖలు చేసినారు.

పేర్కొన్న దరఖాస్తును బలపరుస్తూ వేసిన అఫిడవిట్ లో, ఈ దస్తావేజులను వ్రాతపూర్వక వాంగ్మూలముతో పాటు ఎందువలన దాఖలు చేయలేక పోయినారో, దానికి వారు ఎటువంటి కారణము చెప్పలేదు.వారి సాక్ష్యము కొరకు ఆ తేది నాటికి కేసు వేసినందున, వారు దస్తావేజులను దాఖలు చేస్తున్నట్లుగా, కేవలం పేర్కొనినారు.

ఇంతకు ముందుగానే, దస్తావేజులను దాఖలు చేయలేకపోవుటకు ఎటువంటి కారణము చూపలేదని, పేర్కొనుచూ, పిటిషనర్లు అట్టి దరఖాస్తును వ్యతిరేకించినారు.

క్రింది కోర్టు తేది. 03-12-2018 ఉత్తర్వు ద్వారా రూ.250/- చెల్లింపు పై,ఈ క్రింది పేర్కొనినట్లుగా దరఖాస్తును స్వీకరించినారు.

"ఇరు పక్షములను వినినాము. రికార్డులనుపరిశీలించినాము.పిటిషన్ ను కొట్టివేయుటకు ప్రమాణ పత్రములో సమర్ధనీయమైన ఆధారములు లేవు అఫిడవిట్ లోపేర్కొన్న కారణముల దృష్ట్యా, సంబంధిత అధికారుల నుండి,పిటిషనరు బహిరంగ దస్తావేజులైనట్టి,దస్తావేజులను స్వీకరించేను.దస్తావేజులను ,రుజువు మరియు ప్రస్తుత సంగతమునకు లోబడి, న్యాయాహితమునకు, ప్రతిపక్షమునకు రూ.250/- ఖర్చులు ఇచ్చుటపై స్వీకరించవచ్చును.ఫలితంగా ఈ పిటిషన్ అనుమతించబడుతుంది.

దీనిని ప్రతిఘటిస్తూ, ఈ రివిజన్ దాఖలైనది.

వ్రాతపూర్వక వివరణలతో పాటు ముందుగా దాఖలు చేయని పత్రములను ఐ.ఎ.నెం.695/2018 తోపాటు దాఖలు చేయుటకు కారణములను తెలియపర్చకుండా, క్రింది కోర్టు ఐ.ఎ.నెం.695/2018 అనుమతించదని వాదుల తరపు న్యాయవాది ప్రతివాదన చేసినారు.ప్రతివాదులు ముందుగా పత్రములను సమర్పించకుండుటకు, ఎటువంటి కారణము చూపలేదని, వాదులు నిర్ధిష్ట వాదనను వినిపించారని, ఆయన కూడా వివరించినారు.అట్టి వాదనలో, నాకు ఎక్కువ బలము కనిపించినది.

తేది.01-07-2002 నుండి అమలులోకి వచ్చిన సివిల్ ప్రొసీజర్ స్మృతికి,యాక్టు 22/2002 ద్వారా జరిగిన సవరణ తదుపరి, తన ప్రతివాదనను, బలపర్చు, ఒక దస్తావేజుపై తన ప్రతివాదన ఆధారపడునో, దగ్గర ఉన్న లేక అధికారములో ఉన్నఎటువంటి దస్తావేజుపై ఆధారపడునో, అట్టి దానిని తన వ్రాతపూర్వక వాం గ్మూలముతో పాటుగా సమర్పించవలసిన భారము ప్రతివాదిది మరియు ఒక కాపీ ని కూడా దాఖలు చేయవలెను, మరియు వ్రాతపూర్వక వాంగ్మూలముతో పాటు దాఖలు చేయనిచో, కోర్టు యొక్క ఆమోదము లేకుండా, దానిని తరువాత

దాఖలు చేయజాలరు (ఆర్డర్,VIII రూల్ 1ఎ (1&3) సి.పి.సి.) ఇరువురికి చెందిన దస్తావేజులను తెలుసుకొని వుండి విచారణకు వెళ్లాలనునది ఈ నిబంధన యొక్క కారణము, మరియు కక్షిదారులో ఏ ఒక్కరూ తన సాక్ష్యము పూర్తియైన తరువాత, తరువాతి దశలో, ఏ ఇంకొకరిని ఆశ్చర్యపర్చజాలరు.

కక్షిదారులు దస్తావేజులు దాఖలు చేయుటకు అనుమతించు విషయములో ఎట్టి ఖచ్చితమైన నిబంధన లేదని, తన ప్లీడింగులతోపాటు తన దస్తావేజులు దాఖలు చేయనందుకు కక్షిదారుడు చూపిన కారణము, అస్పష్టమైనప్పటికి దానిని అనుమతించవచ్చునను తన వాదానను బలపర్చుకొనుటకు ప్రతివాదుల న్యాయవాది శ్రీ.కె.జగదేశ్వర్ రెడ్డి,ఎం.ఆర్. ఆంజనేయులు మరియు ఆర్. సుబ్రమణ్యం ఆచారి1 తీర్పుపై ఆధార పడదల్చినారు. ఆ అభిప్రాయముతో నేను ఏకీభవించుట లేదు.

ప్రస్తుత కేసు వంటి కేసులలో, ఎక్కడైతే ప్రతివాది/వాది సాక్ష్యము పూర్తియైన తరువాత వ్రాతపూర్వక వాంగ్మూలముతో పాటు దాఖలు చేయబడని క్రొత్త దస్తావేజు ను స్వీకరించుటకు దరఖాస్తును ప్రతివాది/ ప్రతివాది (డిఫెండెంట్) దాఖలు చేసినచో, వారికి, వాటిని వివాదము చేయు అవకాశము లేనందున వాదులకు తీవ్రమైన ప్రతికూల అభిప్రాయము కలుగచేయును. ఈ దస్తావేజులు గురించి వారికి తెలిసి ఉండి ఉన్నట్లయితే, ప్రతివాదులు ఇప్పుడు ప్రవేశ పెట్టుటను కోరుతున్న దస్తావేజులను ఎదుర్కొనుటకు, వారి కేసును బలపర్చుకొను దస్తావేజులను కూడా దాఖలు చేసియుండెడివారు.

రవి సతీశ్ మరియు ఎడల దుర్గా ప్రసాద్2 కేసులో, కోర్టు ఈ క్రింది విధంగా నిర్ణయించినది :"కోర్టు అనుమతి మంజూరు చేసినప్పుడు మాత్రమే, దస్తావేజులను స్వీకరించుటకు, ఆర్డర్ VIIIలోని రూల్ 1-ఎ,సబ్రూల్(3)అనుమతించును.

వ్రాతపూర్వక వాదనలతో పాటు పేర్కొన్న దస్తావేజులను దాఖలు చేయుటలో విఫలమైనందుకు, ఎటువంటి కారణములు చూపించ లేనప్పటికీ, అటువంటి దస్తావేజులను స్వీకరించుటకు కేవలం అడిగినంత మాత్రాన అనుమతి మంజూరుచేయబడదు, లేక అట్టి దస్తావేజులను స్వీకరించుటకు కోర్టు పోస్టు ఆఫీసు మాత్రము కాదు.

1.2012(5) ఎ.ఎల్.డి. 243.2.2009(3) ఎ.ఎల్.టి. 236 వ్రాతపూర్వక వాంగ్మూలముతో పాటు వేయవల్సిన దస్తావేజులను ముందుగా దాఖలు చేయలేకపోవుటకు చాలినంత కారణము చూపుట వదిలిపెట్టి అసలు ఎటువంటి కారణమును, ప్రస్తుత కేసులో ఒప్పుకొన్నట్లు గానే, వాది సమర్పించలేదు.ఎటువంటి కారణములు ఇవ్వకుండుటను ఎంచుకున్న , తన వంతుగా దస్తావేజులను తీసుకొనుటలో విఫలమైనందున వాది యొక్క హక్కుకు ప్రతికూలముగా ప్రభావముచూపునని, క్రింది కోర్టు దస్తావేజులను స్వీకరించి యుండవల్సినదను వాదన చేయుటకు వాదికి అవకాశము

లేదు.దస్తావేజులను తీసుకొను సమయంలో దస్తావేజుల యొక్క స్వీకరణ యోగ్యత మరియు రుజువు అను విషయములు లోనికి వెళ్లరాదనునది నిస్సందేహముగా వాస్తవమై ఉండగా, వ్రాతపూర్వక వాగ్మూలముతో, తొలుత, దాఖలు చేయుటలో, దరఖాస్తు దారుని యొక్క విఫలతకు సమర్ధనీయమైన, తగిన కారణములను చూపిన పిదప మాత్రమే కోరబడిన అనుమతి మంజూరు కాబడును అనునది "వాస్తవము".

ప్రతివాదుల తరపు న్యాయవాది కూడా వొరుగంటి నారాయణ రావు మరియు బొడ్ల రామమూర్తి3 అను తీర్పుపై ఆధారపడెను. ఈ కేసులో కూడావ్రాతపూర్వక వాగ్మూలముతో పాటు పేర్కొనిన దస్తావేజులనుదాఖలు చేయుటలో విఫలమగుటకు ఎటువంటికారణములు చూప లేనప్పుడు కూడా, దస్తావేజులను తీసుకొనుటకు కోర్టు అనునది పోస్టు ఆఫీసు కాదనియు మరియు సి.పి.సి.లోని ఆర్డర్ VIII, రూల్ 1-ఎ(3)కి లోబడి, ఆలస్యముగా దస్తావేజులను దాఖలు చేయుటకు అనుమతి, కేవలం అడిగినంత మాత్రాన మంజూరు చేయబడదను అభిప్రాయమును, ఈ కోర్టు వ్యక్తపర్చినది

వ్రాతపూర్వక వాంగ్మూలముతోపాటు దస్తావేజులు దాఖలు చేయుటలో, తన అధీనములో లేని పరిస్థితుల దృష్ట్యా, కక్షిదారుడు నిరోధించబడినప్పుడు మాత్రమే, ప్రతివాదిని దస్తావేజులను తరువాత కాలంలో దాఖలు చేయుటకు కోర్టు అనుమతించుటకు పరిశీలించవచ్చునని పేర్కొనినది.

3. 2011 (6) ఎ.ఎల్.టి. 299 ఈ అభిప్రాయము దృష్ట్యా, రివిజను అనుకూలముగా తీర్మానించ బడినది.V అదనపు జిల్లా జడ్జి, భోనగిర్, యొక్క ఓ.ఎస్.నెం. 113/2013 నందలి ఐ.ఎ.నెం. 695/2018లోని తేది.03-12-2018 ఉత్తర్వు రద్దు చేయబడినది మరియు పేర్కొనిన ఐ.ఎ. కొట్టివేయబడినది.

ఖర్చుల గురించి ఎటువంటి ఉత్తర్వులేదు.పెండింగులో ఉన్న అప్లికేషన్లు ఏమైనా ఉన్నట్లయితే అవి ముగించబడినవి.

**(ఎంఎస్ రామచంద్రరావు, న్యాయమూర్తి)**

1 ఆగష్టు,2019

గమనిక : ఎల్.ఆర్. కాపీని గుర్తించవలెను.